# గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- **కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం**



భూత్పూర్ : కప్పెటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 14 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు నెల్లికొండి, దమగ్నాపూర్, అల్లీపూర్, రాజోలి, ముచ్చింతల, పల్లమర్రితోపాటు పలు గ్రామాల్లో మంగళవారం కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గాన్ని సాగునీటి కోసం నిర్మించిన కర్వెన ప్రాజెక్టు, చెక్ డ్యాంలు, చింతకుంట వాగుపై నిర్మించిన వంతెన, ప్రతి గ్రామానికి బీటీరోడ్లు అలాగే సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, నవంబర్ 14 : తెలంగాణ రాష్ట్రంలో వృద్ధుల ఆత్మగౌరవం బీఆర్ఎస్ ప్రభుత్వమే కాపాడిందని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కప్పెటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వృద్ధులను దివ్యాంగులను ఓటు బ్యాంక్‌గానే ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ వృద్ధులకు, దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో రానున్న రోజుల్లో ఏకంగా రూ.5 వేలకు పెంచానున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, రైతు బంధు మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, వైస్‌ఎంపీపీ నరేశ్‌గౌడ్, సర్పంచ్ వేణుగోపాలాచారి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



దేవరకద్ర : జీన్గురాలల్లో ప్రచారం చేస్తున్న కార్యకర్తలు



దేవరకద్ర రూరల్ : అల్లీపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 14 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ఉందని ఎంపీటీసీ తిరుపతయ్య, సర్పంచ్ శ్యాం సుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మండల నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీన్గురాలలో ఎంపీటీసీ, సర్పంచ్ ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 14 : బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తరపున మదనాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు లబ్ది పొందిన కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, సర్పంచులు, ఎంపీటీసీ, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణను ఆగం చేసింది కాంగ్రెస్ పార్టీనే..

- **ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**



మూసాపేట : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 14 : 55 సంవత్సరాలు పాలించి తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దుయ్యాబట్టారు. అడ్డాకుల మండలంలోని పోన్నకల్ గ్రామం బీజేపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కర్నె దశరథ, ఆటో తిరుపతి, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీకి చెందిన మండ్ల అంజన్న, కృష్ణయ్య, తిరుపతయ్య, రవి, చిన్న కొండన్న, కొత్తపల్లి చిన్న మొగిలన్న, బుచ్చన్నలతోపాటు మరి కొంత మందికి గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ నియోజకవర్గంలో అనుభవం ఉన్న వారు ఎంతో మంది మేధావులు ఉన్నారని, వారు 55 సంవత్సరాల పాలనలో తెలంగాణకు ఏం చేసింది..? ఈ పదేళ్లలోనే సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ఉన్న తేడా గుర్తించి, నిజాయితీతో ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. నీటి బుడగల లాంటి మాటాలు చెప్పె కాంగ్రెస్ పార్టీని నమ్ముతారో, లేదంటే సబండ వర్గాల బంధువుగా మారిన సీఎం కేసీఆర్‌ను నమ్మి ఓటు వేస్తారో ప్రజలే ఆలోచించుకోవాలని చెప్పారు. ప్రతిఒక్కరూ ఆలోచించి మంచిని గుర్తించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేకర్‌రెడ్డి, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహముద్, విజయ్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సలీం, మద్ద తిరుపతయ్య యాదవ్, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

### కారుగుర్తుకు ఓటు వేయాలి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని గ్రామాల్లో జోరుగా కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం కౌకుంట్ల మండలం పేరూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల జెడ్పీటీసీ అన్నపూర్ణతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



దేవరకద్ర రూరల్ : పేరూర్‌లో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

## బీఆర్ఎస్‌దే విజయం



సమావేశంలో మాట్లాడుతున్న ఈవీ గోపాల్

దేవరకద్ర, నవంబర్ 14 : ఎన్నికల్లో ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయమని మాజీ ఎంపీపీ ఈవీ గోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాడ తర్వాత సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రజల ముందుకు వచ్చి మరోసారి మోసం చేస్తుందని దీని ప్రజలు గమనించి వారికి బుద్ధి చెప్పాలన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్‌తో పాటు రైతు బీమా, రైతుబంధు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఎవరూ ఎన్ని కుట్రలు చేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేశ్‌కుమార్, రాయుడు పాల్గొన్నారు.

## వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- **పోలీస్ పర్యవేక్షకుడు లక్కియా కరుణాగరన్**

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా అధికారులు, పోలీసులు తనిఖీల కోసం ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల పోలీస్ పర్యవేక్షకుడు లక్కియా కరుణాగరన్ పేర్కొన్నారు. మంగళవారం చింతకుంట మండలం లాల్‌కోట చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు చెక్‌పోస్ట్‌ను సందర్శించి, ఇప్పటి వరకు చెక్‌పోస్ట్‌లో పట్టుబడిన డబ్బులు, మద్యం తదితర విషయాలు తెలుసుకున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా నిఘా పెంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో చింతకుంట ఎస్సై శేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన గొల్లపల్లికి చెందిన నాయకులు

జడ్చర్ల/బాలానగర్, నవంబర్ 14 : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి, ఈర్లపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 70మంది మంగళవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మిడ్జిల్ మండలం బైరంపల్లి, బాలానగర్ మండలం జూలుగడ్డతండాలకు చెందిన వారుకూడా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే బాలానగర్ మండలం జాలుగడ్డతండా, చింతకుంటతండాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలోనాయకులు లక్ష్మణ్‌నాయక్, మంజునాయక్, లింగునాయక్, నరేందర్‌నాయక్, రాంలాల్ పాల్గొన్నారు.